ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐని ఆదరించాలి.. ప్రజా పోరాటాలకు విరాళాలు అందించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర - కే.కోటపాడు : నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి అక్రమాలపై గళమెత్తుతున్న సిపిఐ పార్టీని ఆదరించాలని అనకాపల్లి జిల్లా సీపీఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ నాయకులు, కార్యకర్తలతో కలిసి విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ కి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. అధికారం ఉన్న లేకపోయినా పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆదాని అభివృద్ధి తప్ప దేశ అభివృద్ధిపై దృష్టి లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడంపై విశాఖపట్నం వస్తున్న నరేంద్ర మోడీని ప్రజలు నిలదీయాలన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని రద్దు చేస్తున్నట్లు , సొంత గనులు కేటాయిస్తున్నట్లు , ప్లాంట్ ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించేందుకు అన్ని వనరులు కేటాయిస్తున్నట్లు వేదికపై స్పష్టంగా ప్రకటించాలని అన్నారు. ప్రధానితోపాటు వేదిక మీద ఉన్న చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఈ విషయమై చొరవ తీసుకోవాలని బాలేపల్లి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే మండల తాసిల్దారులకు తమ సీపీఐ శ్రేణులు అర్జీలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రజల కోసం చేస్తున్న పోరాటాల కోసం కార్మికులు చిరు వ్యాపారులు సానుభూతిపరులు విరివిగా విరాళాలు అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు, మండల కార్యదర్శి గొర్లె దేవుడి బాబు, జి ఫణీంద్ర, రెడ్డి అప్పలనాయుడు, దమ్ము ముత్యాల నాయుడు, సీముసిరి సూర్యనారాయణ, చప్ప కోటి, వఱ్ఱీ అప్పారావు, వేమల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన సత్య డాక్టర్

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ (సత్య డాక్టర్) భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి విశాఖలో మంగళవారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని , పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని కిల్లాడ సత్యనారాయణ అభిప్రాయ పడ్డారు. మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తా మన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వర రావు, రాష్ట్ర సంఘటన్ మధుకర్, స్టేట్ జనరల్ సెక్రెటరీ కాశీరాజు, నర్సీపట్నం అసెంబ్లీ సంయోజిక్ గవిరెడ్డి త్రినాథ్ పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - కశింకోట : రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు సూచించారు. మంగళవారం మండలంలోని జట్టపురెడ్డి తుని,నరసింగబిల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్వప్న ఆధ్వర్యంలో జరిగిన పొలంపిలుస్తుంది కార్యక్రమంలో రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రైతుల పొలాల్లోకి వెళ్లి వరి, చెరకు పంటలను పరిశీలించి నూతన వంగడాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులు వ్యవ సాయం చేయకపోతే తినడానికి తిండి దొరకని పరిస్థితి వస్తుందన్నారు. ప్రస్తుతం రైతులు వ్యవసాయంలో నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభిం చాలన్నారు. రైతులు సాంకేతికత, యంత్రాలను విరివిగా వినియోగించాలన్నారు. రైతుల కష్టాలను తెలుసుకొని వారికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వీ.ఏ.ఏ పుష్ప, కే.రామకృష్ణ, జీ.కృష్ణ, రాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లపై విచారణ

విశాలాంధ్ర - నాతవరం : మంగళవారం నాతవరం మండల కేంద్రంలో పింఛన్లపై ముగ్గురు డాక్టర్ల బృందం విచారణ చేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో దివ్యాంగులు (వికలాంగులు) పింఛను నిమిత్తం అనర్హులు అయినవారు దొంగ సర్టిఫికెట్లు పొంది పింఛను తీసుతీసుకుంటున్నట్లు ఆరోపణల మీద ప్రభుత్వం వికలాంగులు తీసుకుంటున్న పింఛను సరైనదా ,కాదా, తప్పుడు ధ్రువపత్రాలు ఏమైనా సమర్పించారా అని విచారణ చేయమనగా, దానిపై డాక్టర్ల బృందం విచారణ చేపట్టింది. మొదటి విడతగా నాతవరం మండలంలో 9 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, దానిలో భాగంగా నాతవరం నందు డాక్టర్ల బృందం విచారణ జరిపింది. ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని డాక్టర్ల బృందం తెలిపింది. కార్యక్రమంలో కేజీహెచ్ డాక్టర్ పి.సత్యరాజు, కోటవురట్ల పి.హెచ్ డాక్టర్ నవీన్ కిషోర్, నాతవరం పిహెచ్సి డాక్టర్ ఎస్. ప్రసన్న పాల్గొన్నారు.

ఆ నాయకుడుంటే పూడిమడక పేరు మార్చేసినేమో..

నేడు పూడిమడక ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - అచ్యుతాపురం : గతంలో ఆ నాయకుడు దత్తత గ్రామం అని పూడిమడకను కాకుండా తన గ్రామం పేరు ఎన్టీపీసీకు పేరు పెట్టాలని గట్టి ప్రయత్నాలు చేశారు. గతంలో పూడిమడక వద్ద ఏర్పాటు చేయాలనుకున్న ఎన్టీపీసీకి పూడిమడక ఎన్టీపీసీ అని పేరు పెట్టారు. మొదట్లోనే ఆ ప్రాజెక్టుకు పూడిమడక ఎన్టీపిసి అని పేరు పెట్టారు. కానీ ఆ నాయకుడు ఎలాగైనా ఎన్టీపీసీకు తన గ్రామం పేరు పెట్టాలని పట్టుబట్టారు. మత్స్యకారుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని దత్తత గ్రామానికి ఎసర పెట్టాలనుకున్నాడు. ఇంతలో కొన్ని అనివార్య కారణాల వలన ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ సంస్థ రూపంలో పూడిమడక ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాంతంలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రజలందరూ స్వాగతిస్తున్నారు. ఈ పరిశ్రమలోనైనా స్థానికులకు చిన్నచిన్న ఉద్యోగాలకు పరిమితం చేయకుండా అర్హతను బట్టి స్థానికులకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

పాడి రైతులు సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యం

విశాఖ డైరీ డైరెక్టర్ సరగడం శంకర్రావు

విశాలాంధ్ర - సబ్బవరం : పాడి రైతులు సంక్షేమమే లక్ష్యంగా విశాఖ డైరీ పనిచేస్తుందని విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకర్రావు అన్నారు. మండలంలోని స్థానిక సబ్బవరం యూనిట్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా పాల ఉత్పత్తిదారులకు సంక్రాంతి పండగ బోనస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పాల్గొని, సంక్రాంతి పండగ బోనస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆనంద్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం మన పాల ఉత్పత్తిదారులకి రెండు పేమెంట్లు ఇచ్చుటకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. దాని ప్రకారం ఈ సంక్రాంతికి రెండు పెమెంట్లు బోనస్ తీసుకోని పాడి రైతులందరూ పండగ ను ఆనందాలతో ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని అన్నారు. అలాగే పాడిని నమ్ముకొని జీవించే ప్రతి రైతుకు కూడా న్యాయం జరగాలి అంటే అది విశాఖ డెయిరీ వల్లే సాధ్యమని తెలిపారు . రానున్న కాలంలో ఇంకా విశాఖ డెయిరీ అభివృద్ధికి మీరందరూ కూడా సహకరించాలని కోరారు. సబ్బవరం మండలం యూనిట్ పరిధిలో గల 104 సెంటర్లు గాను రూ. 4,68,24,664 లు విడుదల చేసామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సబ్బవరం యూనిట్ పరిదిలో 10,206 మంది పాడి రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. అలాగే పాడి పశువుల భీనూ పరిహారపు సొమ్ము రూ. 5,15,000/- లు మరియు పాడి రైతులు భీమా పరిహారం సొమ్ము రూ. 2,25,000/- లు లబ్ది దారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమములో యూనిట్ ఆఫీసర్ ఎ.ఆర్. ప్రభాకర్, యూనిట్ పరిధిలో గల సిబ్బంది, పలువురు పాల సొసైటీ ల అధ్యక్షులు, వేతన కార్యదర్శులు, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలో నూతనంగా ఎన్నికైన ఏడు సాగు నీటి సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించి, ఘన సన్మానం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ఏఈ శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన నాయకులు తోట నగేష్, చిక్కాల శ్రీను, చింతలపు ప్రదీప్, నానాజీ, రావాడ గోవింద్ రెడ్డి, మంచాల గాంధీ, సాగునీటి సంఘాల చైర్మన్లు చింతలపు రామారావు, గణపర్తి నరసింహారావు, గూటూరు రామ గోవిందు, పిరమళ్ళ గోవిందరావు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూముల లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - గొలుగొండ : ప్రభుత్వం ఇచ్చిన సీలింగ్ భూముల లబ్ధిదారులందరికీ పట్టాల మంజూరు చేయాలని పాత కృష్ణ దేవిపేటలో జరిగిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ వెంకట చైన్లకు లబ్ధిదారులు నాయకులు వినతి పత్రాన్ని అందించారు. మంగళవారం పాత కృష్ణ దేవి పేట గ్రామంలో సర్పంచ్ పందిరి సత్యనారాయణ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మేకా సత్యనారాయణ, సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన సీలింగ్ భూముల లబ్ధిదారులు సంవత్సరాల తరబడి భూములు సాగు చేసుకుంటున్న లబ్ధిదారులందరికీ కూటమి ప్రభుత్వం అయినా పట్టాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు అందరికీ పట్టాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కూటమి నాయకులు గ్రామ పెద్దలు అందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ దుంపలపూడి సహదేవుడు ఈర్ని నాగేశ్వరరావు ముప్పల బుజ్జి నాగేశ్వరరావు పాల్గొన్నారు

సీపీఎం నాయకులు అప్పలరాజు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - యస్.రాయవరం : సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ముందస్తుగా పలువురు నాయకులను హౌస్ అరెస్టు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా సిపిఎం నాయకులు అప్పలరాజు గత కొద్దిరోజులుగా నక్కపల్లి మండలంలోని ఏపీఐఐసీ లో ఏర్పాటు చేయబోతున్న బల్క్ డ్రగ్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ఈ బల్క్ డ్రగ్ కు శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో ధర్మవరం గ్రామంలో అప్పలరాజును తన ఇంటి వద్ద కు వచ్చి ఎక్కడికి వెళ్ళకూడదు అని హౌస్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలోని ఇటువంటి అరెస్టులు చేయడం సబబు కాదని నిరసన తెలియజేసే హక్కు ఉందని తెలిపారు.

కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ పరిధిలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి సుమారు 2.80 సెంట్లు ఉందని. దానిని వెంటనే బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. మంగళవారం బొబ్బిలి మండల రెవెన్యూ ఉప తహశీల్దార్ టి కె వి ఎస్ సుబ్బారావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూమి రాజాం కు చెందిన కె.వి.ఆర్ ఆధీనంలో ఉండేదని. ఈ భూమిని బొబ్బిలి పట్టణంలో చెందిన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేయడం జరిగిందని తెలియజేశారు. జూట్ మిల్ భూమి సర్వే నెంబర్ 67/1.67 /2.67/3.67/4.67/5.67/6.67/8 అలాగే67/9 సర్వే నెంబర్లలో పైన తెలిపిన ప్రభుత్వ భూమి ఉందని. గతంలో ఇదే జూట్ మిల్ పై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో. జిల్లా కలెక్టర్ కి, బొబ్బిలి తహశీల్దార్ కి ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. అప్పుడు స్పందించిన రెవెన్యూ యంత్రాంగం ఏదైతే జూట్ మిల్ భూముల్లో ప్రభుత్వ భూమి ఉందో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ రెండు రోజుల కిందట ఈ జూట్ మిల్ కొన్న కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు జూట్ మిల్ ప్రహరీ గోడను చదును చేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డుని తొలగించి లే అవుట్ చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. దీన్ని సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గతంలోజూట్ మిల్లు పనిచేసినటువంటి కార్మికులకు పీఎఫ్ మరియు తదితర బకాయిలు పెండింగ్లో ఉన్నప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా పనులు ప్రారంభించడం చట్ట విరుద్ధం తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు బొబ్బిలి తహశీల్దార్ తక్షణమే స్పందించి బొబ్బిలి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిపై సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కబ్జాకు గురైన భూమిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి. కార్మికులకు బకాయపడ్డ సొమ్మును కార్మికులకు ఇప్పించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట. అప్పన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి మునుకాల శ్రీనివాస్ పాల్గొన్నారు

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాబ్ మేళ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డైకిన్ ఏసి కంపెనీ కి జాబ్ డ్రైవ్ ను మంగళవారం నిర్వహించారు. కంపెనీ హెచ్ఆర్‌లు సురేష్, గాయత్రిలు విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్ కు 162 మంది బిఎస్‌సి విద్యార్థులు హాజరవగా 28 మంది విద్యార్థులు ఎంపిక య్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి తెలియజేశారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు అభినందించారు మరియు జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్లు షాజీనాయర్, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : మార్చి 8 న జరగబోయే జాతీ య లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో, న్యాయవాదులతో మరియు వాది ప్రతివాదుల న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రమాద బీమా క్లెయిమ్ కేసులన్నీ మార్చి 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని,అందుకు జాతీయ లోక్ అదాలత్ ను వేదికగా చేసుకుని ఎక్కువ కేసులు రాజీ చేసి కక్షిదారులకు డబ్బు సమయం వృధా కాకుండా చూడాలని పిలుపునిచ్చిరి. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం మీనా దేవి, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె విజయ కళ్యాణి, కోర్టు జడ్జి కే నాగమణి, మహిళా కోర్టు జడ్జి బి.పద్మావతి, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి లక్ష్మీ కుమారి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టీవీ రాజేష్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్‌దేవి రత్నకుమారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి రమ్య, పాల్గొన్నారు.

పనులు కల్పించాలని శిక్షణ

విశాలాంధ్ర - గజపతి నగరం : గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో కళ్యాణి ఆధ్వర్యంలో ఏపీవో సిహెచ్ రామారావులు ఫీల్డ్ అసిస్టెంట్స్ కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం గౌరవ కమీషనర్ తో ఫీల్డ్ అసిస్టెంట్ రాబోయే ఆరు నెలలు పనులు కల్పించాలని వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా బిల్లులు చేయించాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో జేఈ టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

వాస్తవాలను ప్రజాస్వామ్యానికి తెలియజేసేది విశాలాంధ్ర

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - లక్కవరపుకోట : వాస్తవాలను ప్రజాస్వామ్యానికి తెలియచేసేది విశాలాంధ్ర తెలుగు దినపత్రిక అని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల నీ యోజన వర్గం పార్టీ కార్యాలయంలో విశాలాంధ్ర క్యాలెండర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచేది విశాలాంధ్ర దినపత్రిక అని అన్నారు. 72 సంవత్సరాల చరిత్ర కలిగిన పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ యస్. సన్యాసిరావు, వేపాడ విలేఖరి, వి శ్రీనివాసరావు, ఎస్ కోట పట్టణ విలేకరి వర్మ రాజు, గ్రామీణ విలేకరి శ్రీనివాసరావు, ఎల్ కోట విలేఖరి జి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు కాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ సభను విజయవంతం చేయండి : కూటమి నాయకులు

విశాలాంధ్ర - భోగాపురం : విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కూటమి నాయకులు పిలుపు నిచ్చారు. భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు కూటమి శ్రేణులుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పరిశీలకులుగా హాజరైయ్యారు. శాసన సభ్యురాలు లోకం నాగ మాధవి, టీడీపీ ఇన్చార్జి, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, బిజెపి ఇన్చార్జి బుర్లె శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలు అయిన విశాఖ రైల్వే జోన్, విశాఖ మెట్రో జోన్, అనకాపల్లి ఫార్మా సిటీ తదితర ప్రాజెక్టలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్న సందర్భంలో ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నెల్లిమర్ల నియోజకవర్గం తరపున అన్ని మండలాలు, గ్రామాలు, వార్డుల నుండి భారీ సంఖ్యలో కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

విశాలాంధ్ర - వేపాడ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రోడ్ షో, సభ విజయవంతానికి గ్రామ, మండల స్థాయి నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేపట్టాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎల్.కోట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక శాసనసభ్యురాలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారితో కలిసి ప్రధాని సభ విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై విస్తృత కసరత్తు చేసారు. ఇందులో భాగంగా గ్రామ లెవెల్లో క్యాడర్ ను సమాయత్తం చేసుకొని పెద్ద ఎత్తున జనాన్ని ప్రధాని సభకు తరలించాలని శృంగవరపుకోట నియోజకవర్గ పరిశీలకులు సొంగా రోషన్ కుమార్ నిర్ణయించారు. ఇందుకోసం ఎస్.కోట నియోజకవర్గంలో గల ఐదు మండలాలకి 83 బస్సులు కేటాయించడం జరిగిందని సూచించారు. 10 వేల మందికి పైగా జనసమీకరణ చేసేందుకు వీలుగా ఇప్పటి నుంచే కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అలాగే కార్యకర్తలు నాయకులందరు మోటారు బైక్స్, కార్లలో తరలి వచ్చి ప్రధాని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జీడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు ఘనంగా జరిగాయి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : విజయనగరం దాసన్నపేట శ్రీ చిన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఆరవెల్లి రామాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకం అనంతరం విశేష అలంకరణ వడమాల అప్పాల మాల సేవా కార్యక్రమాలు జరిగాయి. పప్పు విజయ్ కిషోర్ తిలక్ అనురాధ దంపతులు స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు చేసుకుని భక్తులకి వడలు అప్పాలుప్రసాదం పంపిణీ చేశారు. భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం జగదీశ్వరి తెలిపారు.

హెచ్ఎంపీవీ పట్ల ఆందోళన వద్దు..ప్రజలు తమవంతు సహకారం అందించాలి

జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి జీవనరాణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : హెచ్ఎంపివి వ్యాధిపట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.జీవనరాణి చెప్పారు. అయితే కోవిడ్ సమయంలో తీసుకున్న మాదిరిగానే తగిన జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. తమ ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న హెచ్ఎంపివి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించడం తదితర ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవాలని తమకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఇదేమీ అంత ప్రమాదకరం కాదని, ఆందోళన చెందవద్దని సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా వైద్యారోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పరంగా కృషి జరుగుతోందని చెప్పారు. సీజనల్ వ్యాధులను అదుపు చేసేందుకు జిల్లాలో అన్ని రకాల జాగ్రత్తలను తీసుకున్నామని తెలిపారు. దీనిలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామని చెప్పారు. ఏ వ్యాధిని అదుపు చేయాలన్నా, అరికట్టాలన్నా ప్రజల సహకారం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. వ్యాధులను అదుపుచేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం విస్తృత చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే సరైన ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలకు 24 గంటలూ మెరుగైన వైద్యసేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రాణాంతక కేన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు. అలాగే జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి ఇంటింటి సర్వేను ప్రారంభిస్తామని, దీనికి ప్రజలంతా తమవంతు సహకారం అందించి, శరీరంపై స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే తమ సిబ్బందికి తెలియజేయాలని డిఎంఅండ్‌హెచ్ఓ సూచించారు. విలేకర్ల సమావేశంలో డిటిఓ డాక్టర్ కె.రాణి, జిల్లా మలేరియా నివారణాధికారి మణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ముందుస్తుగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అరెస్టు

విశాలాంధ్ర – బొబ్బిలి : దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం జిల్లాలో బుధవారం పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్ట్ లో భాగంగా పట్టణం బిటిఐ కాలనీ సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణని హౌస్ అరెస్ట్ పట్టణ ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ రాములు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి ర మణ మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు పాల్పడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గ చర్యలను ఖండించారు.

డిజిటల్ అరెస్టు పట్ల అవగాహనకు రూపొందించిన లఘు చిత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : డిజిటల్ అరెస్టు పట్ల ప్రజలను జాగ్రత్తం చేసే, వారిలో అవగాహన కల్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు టూల్స్ వినియోగించి ప్రత్యేకంగా రూపొందించిన లఘు చిత్రంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – డిజిటల్ అరెస్టు పేరుతో సైబరు మోసగాళ్ళు కాల్స్, లింక్స్ మరియు వీడియో కాల్స్ తో ప్రజలకు ఫోన్లు చేస్తూ, వారిని భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు నేరగాళ్ళు ముందుగా ఫోను చేసి వ్యక్తిగత సమాచారం, చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి వివరాలను తెలిపి, దూర ప్రాంతాల్లో ఉన్న తమ బంధువులు లేదా పిల్లలు పోలీసు కేసులో ఇరుక్కున్నారని లేదా కొరియర్ చేసిన ప్యాకేజిలో మాదక ద్రవ్యాలను విదేశాలకు పంపుతున్నట్లుగా నిర్ధారణ అయ్యిందని లేదా ఫేక్ పాస్పోర్టులు, బంగారం బిస్కట్లు ఉన్నాయని, మనీ లాండరింగుకు పాల్పడుతున్నట్లుగా గుర్తించినట్లు, కేసు కూడా నమోదు చేసినట్లు, విచారణ నిమిత్తం తాము సూచించిన ప్రాంతానికి వ్యక్తిగత నిమిత్తం రావాల్సి ఉంటుందన్న సమాచారం అందించి భయభ్రాంతులకు గురి చేస్తారన్నారు. అంతేకాకుండా, సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా టాస్క్ ఫోర్స్ లేదా పోలీసు అధికారులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారన్నారు. తదుపరి సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా లేదా సిబిఐ అధికారిగా లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును చూపుతారన్నారు. సమాధైన కేసులో దర్యాప్తు నిమిత్తం తమ వద్దకు రావాల్సి ఉంటుందని భయపెడతారన్నారు. తాము రాలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరుకావచ్చునని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వాటిపై క్లిక్ చేసి, స్కైప్లో దర్యాప్తుకు హాజరవ్వాలని సూచిస్తారన్నారు. సైబరు మోసగాళ్ళు పంపిన లింకును క్లిక్ చేస్తే, తమ బ్యాంకు సేవింగ్ ఖాతాల్లోని నగదు వారికి గురవుతుందన్నారు. కొన్నిసార్లు తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా గోప్యంగా ఉంచాలని, తమపై నమోదైన కేసులో సహాయం చేస్తామని, చర్యలు నిలిపేస్తామని నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలుసేకరించి, ఖాతాలో డబ్బును జాజేస్తారన్నారు. ఫోన్లో వాట్సాప్, స్కైప్ వంటి యాప్స్ ద్వారా వీడియోకాల్స్ చేసి సిబిఐ, కస్టమ్స్ మరియు పోలీసు అధికారిగా నమ్మించి, నకిలీ పత్రాలతో బెదిరించి, జైలు పాలు చేస్తానని ప్రజల్లి భయపెట్టి అందినంత సొమ్మును తమ ఖాతాలకు జమ చేసుకుంటారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఇటువంటి సైబరు మోసగాళ్ళ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దర్యాప్తులో డిజిటల్ అరెస్టు అన్నది లేదన్నారు. ఈ తరహా కాల్స్ ఎవరికైనా వస్తే అప్రమత్తంగా వ్యవహరించాలని, స్థానిక పోలీసు స్టేషను లేదా 1930కు లేదా %https://cybercrime.gov.in% ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలకు డిజిటల్ అరెస్టు పట్ల అవగాహన కల్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు టూల్స్ ను వినియోగించి వినియోగించి పాత్రలను సృష్టించి, షార్టు ఫిల్మ్ ను రూపొందించి, సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్ ద్వారా ప్రజలకు చేరువ చేయనున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. షార్టు ఫిల్మ్ ను రూపొందించుటలో క్రియాశీలకంగా పని చేసిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబులు బి.రాంబాబును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రంను ప్రధానం చేసారు. ఈ షార్టు ఫిల్మ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్పీ సిఐ ఎ.వి.లీలారావు, కానిస్టేబులు బి.రాంబాబు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ, ఐసీటీ అకాడమీతో విద్యార్థులు, అధ్యాపకుల అభివృద్ధికి ఒప్పందం

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ (జేఎన్‌టీయూజీవీ) చెన్నైలో ఉన్న భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థాపితమైన లాభాపేక్షలేని సంస్థ ఐసీటీ అకాడమీతో మౌలిక అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదుర్చుకుంది. మానవ వనరుల నైపుణ్యాలను పెంపొందించడంలో ఐసీటీ అకాడమీ చేసిన ప్రభావవంతమైన కృషికి ప్రసిద్ధి ఉంది. ఈ భాగస్వామ్యం ద్వారా జేఎన్‌టీయూజీవీ అధ్యాపకులు, విద్యార్థుల అభివృద్ధిని పూర్తిగా సాధించేయడమే లక్ష్యం. ఈ ఒప్పందం క్రింది లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తుంది: అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడం. విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు అందించి అకాడమిక్ మరియు పరిశ్రమ అవసరాల మధ్యున్న అంతరాన్ని తొలగించడం. వ్యాపార సృజనాత్మకతను ప్రోత్సహించడం మరియు యువతను ఉద్యోగస్థులుగా మరియు నాయకులుగా తీర్చిదిద్దడం. పరిశోధన మరియు ప్రచురణ అవకాశాలను పెంపొందించడం. డిజిటల్ శక్తికరణను మరియు పరిశ్రమ-సంస్థ అనుసంధానాన్ని బలోపేతం చేయడం. ఈ ఒప్పందం పై ప్రొఫెసర్ జి. జయ సుమ, జేఎన్‌టీయూజీవీ రిజిస్ట్రార్, జి. సరవనన్, ఐసీటీ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ ..ఎస్. దినకర్ రెడ్డి, రాష్ట్ర అధిపతి – ఆంధ్ర ప్రదేశ్లు సంతకాలు చేసి అంగీకార పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి. జయ సుమ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం అధ్యాపకులు మరియు విద్యార్థుల నైపుణ్యాలను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ఒప్పందం విశ్వవిద్యాలయ అకాడమిక్ మరియు వృత్తిపరమైన అవకాశాలను మరింత బలోపేతం చేయనుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి. రాజ్యలక్ష్మి, ఇన్‌ఛార్జ్ వైస్-చాన్సలర్ డాక్టర్ ఆర్. రాజేశ్వరరావు, ప్రిన్సిపాల్ %c% అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ డాక్టర్ జి. జె. నాగరాజు, పరిశ్రమ సంబంధాలు, ప్లేస్‌మెంట్స్ ఇన్-చార్జ్ డైరెక్టర్ %c% వైస్ ప్రిన్సిపాల్ విభాగాధిపతులు యాకాల సురేష్, విశాఖపట్నం ప్రాంత సంబంధాల మేనేజర్ హాజరయ్యారు. ఈ పునఃశ్చిక భాగస్వామ్యం జేఎన్‌టీయూజీవీ దృష్టికోణాన్ని జాతీయ విద్యా మరియు పరిశ్రమ లక్ష్యాలతో అనుసంధానిస్తూ, వృత్తిపరమైన అభివృద్ధి మరియు సామర్థ్య నిర్మాణానికి కొత్త మార్గాలను తెరుస్తుందని భావిస్తున్నారు. ఇరు సంస్థల ఈ భాగస్వామ్యాన్ని విజయవంతంగా అమలు చేసి ప్రభావవంతమైన ఫలితాలను సాధించడంపై కట్టుబడి ఉన్నాయి.

రాష్ట్రస్థాయి పోటీలలో సాయి గౌతమి స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర – గజపతినగరం : మండలంలోని మధు పాడ గ్రామంలో గల సాయి గౌతమి స్కూల్ విద్యార్థిని గవిరెడ్డి శశాంక్ అదా రాక్ ఇడిఎల్ వేదిక మ్యాథమెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు రెండు రోజుల క్రితం విజయనగరంలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్ వేదిక్ గణిత పోటీల్లో శశాంక్ తన మేధస్సుతో ఛాంపియన్గా నిలిచారు దీంతో హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సాయి గౌతమి స్కూల్ కరస్పాండెంట్ ఎస్ఎస్ నాయుడు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది శశాంక ను అభినందించారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పుష్పయాగం

విశాలాంధ్ర – బొబ్బిలి : బొబ్బిలి రాజవంశీయుల ఇలవేల్పు శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించిన పుష్పయాగం కు భక్తుల నుండి విశేష స్పందన లభించింది.పుష్పయాగం నిర్వహణలో 108 పూల బుట్టలతో బొబ్బిలి కోట నుండి భారీ గా ఊరేగింపుగా తీసుకువెళ్ళి, స్వామి వారికి పూలు నివేదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ,పార్వతీపురం నియోజక వర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఈ పుష్పయాగంలో పాల్గొన్నారు.

ఆక్రమణలో మెట్ట పోరంబోకు భూమి

దూకుడు పెంచుతున్న రియల్ వ్యాపారులు

విశాలాంధ్ర – వేపాడ : మండలంలో రియల్ వ్యాపారులు దూకుడు పెంచుతున్నారు. ప్రభుత్వ భూములతో పాటు గెడ్డ పోరంబోకులు కొండ పోరంబోకు భూముల్ని వారి కనుసన్నల్లో చదును చేసి ఆక్రమించేస్తున్నారు. ఇలాంటి కబ్జాలపై రెవెన్యూ అధికారులు ఎంతైనా స్పందించాల్సిన అవసరం ఉంది. మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు పెద దుంగాడ రెవెన్యూలో సర్వే నంబర్ 65లో ఉన్న కొండ పోరంబోకు భూమి ఓ రియల్ వ్యాపారి తన భూమికి ఆనుకొని ఉండడంతో సుమారు ఎ. 0.25 సెంట్లు కొండ పోరంబోకు భూమి ఆక్రమించి తనదైన శైలిలో కబ్జా చేసి ఆక్రమించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై గ్రామ రెవెన్యూ అధికారుల దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, ఇప్పటికైనా గ్రామ రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ఆక్రమణలో ఉన్న కొండ పోరంబోకు భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసుని వివరణ కోరగా : పెద్ద దుంగాడ రెవెన్యూలో సర్వేనెంబర్ 65లో కొండ పోరంబోకు భూమి ఆక్రమించినట్లు నా దృష్టికి రాలేదని. ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే ఆక్రమణ తొలగించడం జరుగుతుందని అన్నారు.

జలగడుగుల కామేశ్‌కు సఫాయీ కర్మచారీ సంఘం ఉత్తరాంధ్ర బాధ్యతలు

విశాలాంధ్ర – విజయనగరం అర్బన్ : ప్రోగ్రెసివ్ సఫాయి కర్మచారీస్ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా జలగడుగుల కామేష్ మరోసారి ఎన్నికయ్యారు. ప్రోగ్రెసివ్ కర్మచారీస్ సంఘం జాతీయ అధ్యక్షుడు ఇ.వీరరాజు ఈ మేరకు నియామకపత్రాన్ని జలగడుగుల కామేష్ కు అందజేశారు. విజయనగరం జిల్లా బాధ్యతలతో పాటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల పర్యవేక్షకునిగా కూడా బాధ్యతలను కామేష్ కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రోగ్రెసివ్ సఫాయి కర్మచారీస్ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జలగడుగుల కామేష్ బాధ్యతలను నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల హక్కుల పరి రక్షణ కోసం పని చేస్తున్న జలగడుగుల కామేష్ కృషిని గుర్తించి ఏపీ ప్రోగ్రెసివ్ కర్మచారీస్ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల పరిశీలకునిగా బాధ్యతలను అప్పగించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల హక్కుల పరిరక్షణ, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై జలగడుగుల కామేష్ నాయకత్వంలో అలుపెరుగని రీతిలో పనిచేస్తున్నారు. కార్మికుల పక్షాన నిలుస్తూ అధికారులకు, కార్మికులకు మధ్య అనుసంధానంగా పనిచేస్తూ వస్తున్న జలగడుగుల కామేష్ ప్రోగ్రెసివ్ సఫాయి కర్మచారి సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల బాధ్యతలను అప్పగించడం పట్ల కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తూ జలగడుగుల కామేష్ కు శుభాకాంక్షలు చెబుతోంది. తనపై నమ్మకం ఉంచి కార్మికుల కోసం మరింతగా పనిచేసేందుకు అవకాశం కల్పిస్తూ ప్రోగ్రెసివ్ సఫాయి కర్మచారీస్ సంఘం జాతీయ అధ్యక్షులు ఇ. వీరరాజు తనకు బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని, ఆయనకు కృతజ్ఞతలను తెలుపుతున్నానని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తానని, కార్మికుల పక్షాన మరింతగా అకుంఠిత దీక్షతో సంఘటితంగా ముందుకు వెళ్తామని, అదే సమయంలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని జలగడుగుల కామేష్ తెలిపారు. విజయనగరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జలగడుగుల కామేష్ కు స్వయంగా రాష్ట్ర అధ్యక్షులు గండ్రేటి అంజిబాబు నియామక పత్రాన్ని అందజేశారు.

సీనియర్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు నలుగురు ఎంపిక

విశాలాంధ్ర – విజయనగరం స్పోర్ట్స్ : సీనియర్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు యిద్దరు పురుషులు మరియు యిద్దరు మహిళలు మన జిల్లా వాలీబాల్ చరిత్రలో తొలిసారిగా నలుగురు ఒకేసారి పాల్గొనడం పట్ల జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షులు శ్రీ గవర సూరిబాబు గారు మరియు కార్యదర్శి శ్రీ కెవిఎన్ రాజు (చిన్నారి) హర్షం వ్యక్తం చేశారు. మనోజ్, విజయలక్ష్మి ప్రవళిక ఆంధ్రప్రదేశ్ నుండి ఈ నెల 7 వ తేదీ నుండి రాజస్థాన్ లోని జైపూర్ లో జరిగే నేషనల్స్ లో పాల్గొంటారని అదే విధంగా సాగర్ జార్ఖండ్ తరుపున పాల్గొంటున్నట్లు జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షులు శ్రీ గొవర సూరిబాబు గారు తెలియజేశారు. అదే విధంగా విజయలక్ష్మి అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్లో జరిగే కోచింగ్ క్యాంప్ కి మన దేశం తరుపున పాల్గొనడం పట్ల విజయనగరం జిల్లా వాలీబాల్ సంఘం జిల్లా అధ్యక్షులు సూరిబాబు గారు తెలిపారు. అదే విధంగా విజయలక్ష్మి ప్రవళిక లను జిల్లా వాలీబాల్ కు అందించిన వారి వ్యాయామ ఉపాధ్యాయులు అమరావతి మరియు రవికుమార్ లకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో మన జిల్లా నుండి పాల్గొనాలని జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షులు సూరిబాబు గారు మరియు కార్యదర్శి కెవిఎన్ రాజు ఆకాంక్షించారు. వీరి ఎంపికపటల పట్ల సన్యాసి నాయుడు, కృష్ణంరాజు, భగవాన్ దాస్ గారు అభినందనలు తెలిపారు.

మరుపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర – గజపతినగరం : మండలంలోని మరుపల్లి గ్రామంలో గల బాలాజీ పాలిటెక్నిక్ కళాశాల లో మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భోగి మంటలు వెలిగించి ఆటపాటలతో సాంప్రదాయక దుస్తులలో విద్యార్థులు అలరించిన తీరలు కనువిందు చేసి తెలుగు సాంప్రదాయక పండగలు భావితరాలకు అందించాలని అంటే ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతైనా అవసరమని తెలుగువారికి సంక్రాంతి అంటే ఒక పెద్ద పండగ అని సమాజంలో మనకు చేసేదేనా ఉన్న వారందరి కి కృతజ్ఞతలు చెప్పుకునే పర్వం భోగి. సంక్రాంతి ముక్కనుమ వరకు వారి వారల ఆనందోత్సవాలతో సన్మార్గ సాంప్రదాయాలను నిలుపుతున్న అని ఇటువంటి సంక్రాంతిని పిల్లలు పెద్దలు దగ్గరుండి అందరూ ఆనందదాయకంగా సంతోషంగా జరుపుకోవాలని అని మంత్రి శ్రీనివాస్ మనస్ఫూర్తిగా కోరుకొన్నారు. అలాగే బాలాజీ పాలిటెక్నిక్ కళాశాల లో ఏర్పాటు చేసిన భోగి మంటలు రంగవల్లులు సాంప్రదాయ దుస్తులతో ఉన్న విద్యార్థుల ప్రత్యేక కోడిపుంజు అన్ని చూద కలు చూసి ఆనందదాయకం అయ్యారు అలాగే విద్యార్థినితో దింపొ నృత్యం కలిసి చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ ఈ కళాశాలలో బాగా చదువుకుంటే ప్లేస్మెంట్స్ తీసుకువచ్చి మీ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి శేఖర్ అయన సతీమణి బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్ గొట్టాపు శ్రీదేవి లంక చిన్నం నాయుడు రెడ్డి ప్రసాద్ బొడ్డు ఉమామహేశ్వరరావు రాజగోపాల్, లంక బంగారునాయుడు గోవింద తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నిరోధానికి సిబ్బంది చర్యలు చేపట్టాలి

సీడీపీఓ జాగాన విజయలక్ష్మి

విశాలాంధ్ర – బొబ్బిలి : సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా బాధ్యతగా ప్రతి ఒక్కరూ వయసు నిండిన తర్వాత వివాహాలు చేయాలని తద్వారా వధువు వరుడు ఆరోగ్యంగా ఉంటారని, వారు కలిగిన సంతానం కూడా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని బాల్యవివాహాలు చేసుకుని అరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని పట్టణ సీడీపీఓ జాగాన విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి సంబంధించిన అర్బన్, వెల్ఫేర్,హెల్త్, ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు మరియు వీఆర్వో లతో కిషోర్ వికాసం పథకంపై శిక్షణ కార్యక్రమం సీడీపీఓ జాగాన అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ జాగాన మాట్లాడుతూ 9–21 సం.వయస్సు గల బాల బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు, బాల్య వివాహాల నివారణ, యుక్త వయస్సు లో గర్భధారణ, గర్భస్రావం లాంటి ఆరోగ్య సమస్యలు మరియు వారికి విద్య, వైద్యం మరియు వృత్తి నైపుణ్యం మరియు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలతో పాటు మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, ఎంపిడిఓ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – విజయనగరం అర్బన్ : పేద మధ్యతరగతి వర్గాల వారు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్లా విజయకుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం విజయనగరం పట్టణంలోని దక్షిణ వీధి రామ మందిరం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిల్లా విజయ కుమార్ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పేద, మధ్య తరగతి వర్గాల వారి కోసం స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి, వారికి వైద్య సేవలు అందించాలని సూచించారు. తెలుగు దేశం నేత అవనాపు భావన కోరిక మేరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పట్టణానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మంద కుమారస్వామి హాజరై రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు అందించారు. ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో అత్యంత ప్రధానమైన కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షుగర్, బీపీ రోగులు కంటి సమస్యల పట్ల అశ్రద్ధ వహించవద్దని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి పట్టణంలోని దక్షిణ వీధి, కొత్త అగ్రహారం, బొడ్డూరి జంక్షన్, బ్రాహ్మణ వీధి, గవరవీధి తదితర ప్రాంతాల నుంచి 268 మంది హాజరై కంటి పరీక్షలు చేయుకోగా వారిలో 68 మందిని కేటరాక్ట్ శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంద రవళి, అనువర్తి ఎ.ఓ.బాబ్జీ, గాజు అప్పారావు, రౌతు శ్రీనివాసరావు (చంటి)తో పాటు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసమీకరణపై మండల అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర – జామి : విశాఖలో బుధవారం జరగబోయే ప్రధాని నరేంద్రమోడీ సమావేశానికి సంభందించిన జనసమీకరణపై మండల ప్రత్యేకాధికారి కుమారస్వామి మంగళ వారం మండల స్థాయి అధికారులతో ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. చేస్తున్న ఏర్పాట్లను తెలుసుకున్నారు. అనంతరం వెలుగు శాఖకు చెందినన్న గ్రామాల వివోలతో సమావేశమయ్యారు. ఏ గ్రామాల నుంచి ఎంత మంది మహిళలు సమావేశానికి వస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. మండలంనుంచి దాదాపు నెయ్యందింది మహిళలు సభకు వెళ్ళారని ఏపిఎం మధుమహేష్ వివరించారు.

బాసన భాస్కరరావు కళ్ళు సజీవం

విశాలాంధ్ర – రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేట గ్రామం సమీపంలోని వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న బాసన భాస్కరరావు (70) మృతి చెందారు. అతని నేత్రాలను దానంగా ఇచ్చేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించారు. దీంతో రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జిల్లా ప్రతినిధి, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్ ల ఆధ్వర్యంలో మంగళమ్మ కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం 'ఐ టెక్నీషియన్ నేత్రాలు సేకరించారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు, న్యాయవాది పి. శ్రీనివాసరావు మృతుని కుటుంబ సభ్యులు బొల్ల లలితారాణి తదితరుల సమక్షంలో టెక్నికల్ సిబ్బంది పి. సుజాత, నంది ఉమాశంకర్ కార్నియాలు సేకరించారు. విశాఖపట్నంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి వాటిని అందజేసారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ జగన్మోహన్ రావు, సెక్రటరీ మల్లేశ్వరరావు, జైభారత్ దుర్గా శ్రీనివాస్ తదితరులు దాతలను అభినందించారు. నేత్రదానం వల్ల ఇద్దరికి ప్రపంచాన్ని చూసే అదృష్టం కల్పించారంటూ ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కాలంలో నేత్రదానంపై ప్రజల్లో అవగాహన ఎక్కువైందన్నారు. నేత్రదానం కుటుంబ సభ్యులు సంప్రదించాలని కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, చైతన్యకుమార్ అన్నారు.

బాల్య వివాహాల నిరోధానికి సంయుక్తంగా కృషి చేద్దాం

కిశోర్ వికాసం సదస్సులో ప్రత్యేకాధికారి కుమార స్వామి

విశాలాంధ్ర – జామి : నేడు సమాజంలో అన్ని విధాలా చైతన్య పరిచినా బాల్యవివాహాలు అవిడి అక్కడక్కడా జరుగుతునే ఉన్నాయని, బాల్యవివాహాలను నిరోధించేందుకు అన్ని శాఖలు సంయుక్తంగా కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి కుమార స్వామి సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కిశోర్ వికాసం కార్యక్రమంపై అంగన్వాడీలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి చిన్నారుల రక్షణపైనా, బాల్యవివాహాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ముందుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పివో ఉమా మాట్లాడుతూ కిశోర్ వికాసం లక్ష్యాన్ని వివరించారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కేవలం బాలికలే కాకుండా బాలురకు కూడా విద్య ఆవశ్యకతపైనా అవగాహన కల్పించాలన్నారు. వారి మానసిక పరిస్థితిని చిన్నారులను గ్రూపులుగా విడదీసి గమనించాలన్నారు. వారు నివశించే ప్రాంతాల పరిస్థితులను తెలుసుకుని ఆహార అలవాట్లు విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వీటినిగాను గ్రామ స్థాయిలో పాఠశాల టీచర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త, సంభందిత ఐసిడిఎస్ సూపర్వైజర్ అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. బాల్యవివాహాలు ముఖ్యంగా 16నుంచి 17 ఏళ్ళ వయసు కలిగిన బాలికలు విద్యకు దూరం కావడమేనని అన్నారు. అదే వయసులో ఉన్న అబ్బాయిలు చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. కిశోర్ వికాసం ఫేజ్-2 ద్వారా వారికి అవగాహన కల్పించి వారి మంచి భవిష్యత్ కు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నీలం అప్పలనాయుడు, ఇవోపిఆర్డి ఉమా, ఎంఇవో-2 కె. గంగరాజు, వెలుగు ఎపిఎం మధుమహేష్ తోపాటు ఐసిడిఎస్ సూపర్ వైజర్లు సునీత, కృష్ణవేణి, విమల కుమారి పాల్గొన్నారు.

ఎరువుల కొరతపై మండల సర్వసభ్య సమావేశంలో నిలదీత

విశాలాంధ్ర – మెరకముడిదాం : రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క రైతు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు అన్నారు. మంగళవారం మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి త్రావణి తేజ మాట్లాడుతూ రబీలో అధికదిగుబడినిచ్చే పంటలపైన ప్రతి ఒక్క రైతు అంతర పంటల వైపు దృష్టి సారించాలని అన్నారు. ఈ సమయంలో నర్సయ్యపేట సర్పంచ్ పెనుమత్స అప్పలనాయుడు మాట్లాడుతూ గర్భాం రెవెన్యూ పరిధిలో 6 వేల ఎకరాల భూమి రైతులు సాగు చేస్తుంటే రెండు లారీల్లో మాత్రమే వచ్చే ఎరువు ఎలా సరిపడుతుందని అని ఏవో త్రావణి తేజను నిలదీశారు. దీంతో బ్లాక్ మార్కెట్లో ఎరువులు రైతులు కొనుక్కోవలసిన పరిస్థితి దాపరించిందని అన్నారు. దీనిపై ఏవో స్పందిస్తూ మండలంలో అన్ని పంచాయతీలకు ఎరువులు అందించడం జరిగిందని, దీని పై పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని అన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏ. ఈ రమేష్ మాట్లాడుతున్నప్పుడు నరసయ్య పేట గ్రామంలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ఏ క్షణాన ఏ ప్రమాదం సంభవిస్తుందని భయం గుప్పెట్లో ప్రజలు ఉన్నారని సర్పంచ్ అప్పలనాయుడు లేవనెత్తారు. అదే విధంగా ఉద్యానవన ఎంపీటీసీ సభ్యులు కెంగువ సత్యవతి మాట్లాడుతూ ఈ గ్రామంలో 30 సాగునీటి మోటార్లకు విద్యుత్ సరఫరా అరకొరగా అందడం వల్ల సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గరుగుబిల్లి ఎంపిటీసీ దిలబెలి నాయుడు మాట్లాడుతూ మామిడి రైతులు ఎకరాకు 2000 రూపాయలు ఇన్సూరెన్స్ కట్టిన వరంటుకు ఇన్సూరెన్స్ వర్తించ దాఖలాలు లేవని లేవనెత్తారు. దీనిపై ఉద్యాన శాఖ హెచ్ ఓ అధికారి మాట్లాడుతూ ఇప్పు ఇది ఫుర్తిగా వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ అని, ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో మామిడి పంట నష్టం వచ్చే అవకాశం ఉందని ఇన్సూరెన్స్ కడితే తప్పక పంట నష్టపరిహారం వస్తుందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయవలసిందిగా కోరారు. మామిడి పంటకు బదులు ప్రతి ఒక్క రైతు ప్రత్యామ్నాయ పంటలైన వెదురు సాగు, పామాయిల్ పంటల వైపు దృష్టి సారించాలని కోరారు. ఈ పంటలో సాగు చేయడం వల్ల ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని అన్నారు. 90 శాతం రాయితీతో తుంపర,బిందు సేద్యం వైపు ప్రతి ఒక్క రైతులు దృష్టి సారించాలని కోరారు. శ్యామ్య రామ పరంగి సర్పంచి రెడ్డి శాంతి మాట్లాడుతూ తమ పంచాయతీలో ఎలిమిది మంది మెంబర్లు ఉన్నారని, పాఠశాల భవనం ఒక్కటే ఉండడంవల్ల ఎన్నికల సమయంలో సామాగ్రం పెద ఐదు లోపు ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరుతున్నారని, నూతన భవనం మంజూరు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా గాతాడ సర్పంచ్ సింహాచలం మాట్లాడుతూ తమ పాఠశాలకు కిచెన్ షెడ్ లేదని ఆరుబయట వంటలు చేస్తున్నారని కిచెన్ షెడ్ మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి, మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు , వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ సభ చరిత్రలో నిలిచిపోవాలి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : ప్రధాని మోదీ ఈ నెల 8న విశాఖలో పాల్గొనే బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయేలా, యావత్ దేశం ఏపీ వైపు చూసేలా విజయవంతం చేయాలని జనసేన నేత గురాన అయ్యలు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళ వారం ఆయన మీడియా తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రధాని ఏపీ వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం అని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తోందని, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతోందని, మోదీ సభ, రోడ్ షో లను విజయవంతం చేయడం ద్వారా దానికి కృతజ్ఞతలు తెలపాలన్నారు.

18 ఏళ్ళక్రితం తప్పి పోయి.. జమ్మూ కాశ్మీర్‌లో కనిపించి..

జమ్మూలో తమ గ్రామ మహిళను గుర్తించిన ఆర్మీ యువకుడు సాయి

మహిళను సొంత గ్రామానికి తీసుకువచ్చిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు

విశాలాంధ్ర - జామి : ఆమహిళ పేరు వాకాడ కొండమ్మ. జామి మండలంలోని విజినిగిరి గ్రామంలో సామాన్య మద్య తరగతి కుటుంబం. 18 ఏళ్ళక్రితం తీర్థయాత్రలకు అని వెళ్ళిన ఆమె తప్పిపోయింది. ఆమె కోసం కుటుంబసభ్యులు అందరూ చాలాకాలం ఊరూరా తిరిగారు. కానీ ఉపయోగం లేకపోయింది. ఏళ్లు గడవడంతో ఆమె మరణించి ఉంటుందని అందరూ భావించారు. కానీ అనూహ్యంగా రెండు రోజుల క్రితం విజినిగిరి గ్రామానికి చెందిన సైలాడ సీతారాం కుమారుడు, ఆర్మీ ఉద్యోగి సైలాడ సాయినుంచి గ్రామస్థులకు ఫోన్ వచ్చింది. మన గ్రామానికి చెందిన వాకాడ కొండమ్మ జమ్మూ కాశ్మీర్‌లో ఉందని సమాచారం ఇచ్చాడు. అంతే ఈవిషయం గ్రామంలో దావానంలా వ్యాపించింది. కుటుంబసభ్యులకు ఆనందంకు అవదుల్లేవు. వివరాల్లోకి వెళితే..

విజినిగిరి గ్రామానికి చెందిన వాకాడ కొండమ్మ 18 ఏళ్ళ క్రితం తప్పిపోయింది. ఆమె మరణించిందని అందరూ భావించి దాదాపు ఆమెను మరిచిపోయారు. ఈనేపథ్యంలో సైలాడ సాయి, తన స్నేహితుడు విజయనగరం జిల్లాకు చెందిన మణికంఠతో కలిసి తన విదుల్లో భాగంగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని జమ్మూలో వెళుతుండగా అక్కడ ఓప్రాంతంలో యాచన చేస్తున్న కొండమ్మ తెలుగులో మాట్లాడడం గుర్తించి ఆమె తెలుగు మహిళగా తెలుసుకుని ఆమె వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె తన గ్రామానికి చెందిన మహిళగా గుర్తించిన సాయి వెంటనే విజినిగిరి హెల్పింగ్ హేండ్స్ అసోషియేషన్ సభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించారు. సభ్యులు వెంటనే ఆమెను గ్రామానికి రప్పించేందుకు అవసరమైన రూ.10వేలను వెంటనే ఏర్పాటు చేసారు. అనంతరం ఆమెను రైలులో విశాఖకు తీసుకువచ్చి అక్కడనుంచి విజినిగిరి గ్రామానికి తీసుకువచ్చి ఆమె భర్త కుటుంబసభ్యులకు అప్పగించారు.

హేట్సాప్ హెల్పింగ్ హేండ్స్..

గ్రామానికి చెందిన కొందరు ఉద్యోగులు హెల్పింగ్ హేండ్స్ అసోషియేషన్ పేరుతో ఇప్పటికే అనేక సేవాకార్యక్రమాలను చేస్తున్నారు. గ్రామానికి అవసరమైన సదుపాయాలను కల్పించడంతోపాటు గ్రామంలోని నిరుపేదలకు నెలవారీ రేషన్ సరుకులు అందిస్తున్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఇప్పుడు తమ గ్రామానికి చెందిన మహిళ జమ్మూ కాశ్మీర్‌లో ఉందని తమ సంస్థ సభ్యునిద్వారా తెలుసుకుని ఆమహిళను రప్పించి కుటుంబసభ్యులకు అప్పగించారు. హెల్పింగ్ హేండ్స్ చేస్తున్న సేవలు పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మరణించిన పోలీసు కుటుంబాలకు చేయూత అందజేత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో పని చేసి, ఇటీవల మరణించిన హోంగార్డు మరియు పోలీసు కానిస్టేబులు కుటుంబాలకు "చేయూత"ను అందించేందుకు పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన మొత్తాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవ సాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు మరియు హోంగార్డు కుటుంబాలు అర్ధంతరంగాతమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు పోలీసుశాఖకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత"గా అందజేయడం అభినందనీయ మన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందన్నారు.ఉమ్మడి విజయనగరం జిల్లాలోని బలిజిపేట పోలీసు స్టేషనులో హోంగార్డుగా పని చేస్తున్న బి.నారాయణ స్వామి ఆకస్మికంగా డిసెంబరు 6న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా హోంగార్డ్సు ప్రోగు చేసిన ఒక్క రోజు అలవెన్సు రూ.3,30,150/- ల చెక్ ను వారి సతీమణి బి. శారదకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. జిల్లా పోలీసుశాఖలో విజయనగరం జిల్లాలో కానిస్టేబులుగా పని చేస్తూ, కే.తిరుపతి నాయుడు అనారోగ్య కారణాలతో నవంబరు 9న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన రూ.1,48,300/- ల చెక్ ను వారి సతీమణి కే. నారాయణమ్మకు జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపడతామని, వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని, ఇతర ధృవీకరణ పత్రాలను జతపర్చి జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఓ సూపరింటెండెంట్ ఎ.ఎస్.వి.ప్రభాకర రావు మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సోంపురం జిల్లా పరిషత్ హై స్కూల్ సందర్శన

విశాలాంధ్ర - వేపాడ : మండలం లోని సోంపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌ను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు మంగళవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్టడీస్ హవర్స్ ను పరిశీలించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న సెల్ఫ్ టెస్ట్ లను సద్వినియోగం,చేసుకోవాలని,చక్కని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని,మంచి మార్కులుతో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని, పలు చూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమములో పాటశాలల ప్రధానోపాధ్యాయులు, బివిఏ.రాజు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

టీబీ 100 రోజుల అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - డెంకాద : మంగళవారం డెంకాద ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోన సింగవరం మరియు నాతవలస గ్రామం లో టీబీ 100 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ రమేష్ స్పెషల్ ఆఫీసర్ టీబీ ప్రోగ్రాం సందర్శించారు. గ్రామ ప్రజల అందరికీ టీబీ లక్షణాల కోసం (దగ్గు , ఆయాసం, బరువుతగ్గుట , రక్తము పడుట) వంటి లక్షణాల ఉన్న వారు దగ్గరలో ఉన్న డెంకాద ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కల్లె పరీక్షలు చేసి మందులు ఉచితం గా ఇంటి వద్దకే ఇవ్వబడుతాయి అని చెప్పడం జరిగింది.మరియు షుగర్ ,చెడు వ్యసనాలు , స్మోకర్స్, గతంలో టీబీ మందులు వాడిన వారు, వాళ్ల ఇంట్లో ఉన్న వారికి టీబీ తొందర గా వస్తుందని వివరించడం జరిగింది. అనంతరం ఆసుపత్రిని పరిశీలించారు అక్కడ జరుగుతున్న ఆశ డే కార్యక్రమం లో పాల్గొన్నారు. 100 డేస్ టీబి ప్రోగ్రాం లో ఎన్ని టెస్ట్, పాజిటివ్ వచ్చాయి తదితర వివరాలు మెడికల్ ఆఫీసర్ . భవాని ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్ రావు సి హెచ్ ఓ లు హెచ్ఎస్ ఎల్ టి , ఆశ కార్యకర్తలు, యూత్ లీడర్స్, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకలు పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అందరూ బాగుండాలి, అందరూ సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని ప్రముఖ వ్యాపార వేత్త గుడిశా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో జరిగిన సంక్రాంతి నిత్యావసర వస్తువులు పంపిణి కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముచ్చటగా మూడురోజులు జరుపుకునే పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ ప్రతి ఒక్కరు జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో 52 నిత్యావసర వస్తువులను దాతలు సహకారంతో పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, ప్రాజెక్ట్ చైర్మన్ రావ్వా శ్రీనివాస్, కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, కో ప్రాజెక్ట్ చైర్మన్ కందుల సంతోష్ పాల్గొన్నారు.

పలు సచివాలయాల ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - రాజాం : రాజాం మండలంలోని రాజయ్యపేట, కంచరాం గ్రామాల్లోని సచివాలయాలను ఎంపిడిఓ వి.శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. వివిధ పథకాల అమలు, ఇంటింటా సర్వే, మిస్సింగి సిటీజన్ డేటా ఎంట్రీ,ఈ కెవైసీ తదితరమైన వాటిపై సిబ్బంది తో సమీక్ష జరిపారు. వారికి పలు అంశాలపై దిశా, నిర్దేశం చేసారు.

జీ.కోడూరులో దివ్యాంగ పెన్షన్ల తనిఖీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం జి. కోడూరు, మరియు తూటిపాల పంచాయితీలలో మంగళవారం దివ్యాంగ పెన్షన్ల తనిఖీ చేశారు.బోగస్, నకిలీల ఏరివేతకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. తొలి దశలో శాశ్వత వైకల్య పింఛన్లపై దృష్టి సారించింది. ప్రభుత్వ నిర్ణయంతో బోగస్ లబ్ధిదారుల్లో గుబులు మొదలైంది. గత ప్రభుత్వ హయాంలో అనర్హులకు అడ్డగోలుగా మంజూరైన దివ్యాంగ పింఛన్లపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. సంక్రాంతి పండుగ తరువాత గ్రామాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో తనిఖీలు చేపట్టాలని నిర్ణయించింది. తొలుత శాశ్వత వైకల్య పింఛన్లపై దృష్టి సారించారు. అనంతరం ఇతర కేటగిరీల్లో కూడా తనిఖీలు నిర్వహించి అనర్హులను గుర్తించి రద్దు చేస్తారని అధికారులు తెలిపారు . ఈ విషయం తెలుసుకున్న బోగస్ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ఏపీ సీఆర్పీ ఫెడరేషన్ న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వంగర : వంగర మండల లో ఏపీ సీఆర్‌పీ ఫెడరేషన్ నూతన సంవత్సర కేలండర్‌ను ఎం.సీతారాంపురంహైస్కూల్లో మండల విద్యాశాఖాధికారి వై.దుర్గారావు క్యాలండర్ నుమంగళ వారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రధానోపాధ్యాయులు బి.పద్మావతి, ఏపి టీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లంక రామకృష్ణ, ఏపిటి ఎఫ్ మండల అధ్యక్షులు వై.రామకృష్ణ, యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు బలగ ప్రసాదరావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పెంకిగౌరీశ్వరరావు, ఏ పి టిఎఫ్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు పాలవలస, శ్రీరాముల నాయుడు, ఏపీ సిఆర్పి ఫెడరేషన్ నాయకులు మజ్జిగణపతి రావు, బి.సాంబశివరావు, రెడ్డి వాసు, సాకేటి శ్రీను, బి.అనురాధ, బి ప్రేమ్ కుమార్, కిరణ్ కుమార్, తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల పరిశీలన



విశాలాంధ్ర - డెంకాద : డెంకాద మండలంలో అన్ని గ్రామపంచాయతీ లలో నెల్లిమర్ల శాసన సభ్యులు వారి సూచనలు ప్రకారం సంక్రాతి పండగ సందర్భంగా పూర్తి స్థాయిలో కాలువలు తీయించి, దోమలు పెరగకుండా ఏంటీలార్వ మందులు పిచికారి చేయించ వలసినదిగా తెలియ జేయడం అయింది సంక్రాతి పండగ మంచి వాతావరణం లో ప్రజలందరూ చేసుకొనుటకు గాను ఈరోజు ఆకులపేట, పినతాడివాడ, మోపాడ, గంట్లాం, వెదుర్ల వలస, అక్కివరం, నాతవలస, డి. తాళ్లవలస గ్రామపంచాయతీలలో సర్పంచులు, సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం లు సమక్షంలో పారిశుధ్య పనులు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేశెట్టి శ్రీనివాసరావు, ఈఓ (పి ఆర్ ఆర్డి) వారి సమక్షంలో పరిశీలించడం జరిగింది.

అమర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద ఉన్న అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళ వారం సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు విచ్చేశారు. పాఠశాల ప్రాంగణమంతా సంక్రాంతి సంబరాలలో భాగంగా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇందుమతి మాట్లాడుతూ విద్యార్థులకు పండగ విశేషాలను తెలియపరచడంలో భాగంగా ప్రతి ఏటా ఇటువంటి కార్య క్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యతోపాటు ఇటు వంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల వారు అన్ని విషయాలలో చురుకుదనం ప్రదర్శించే అవకాశం ఉందన్నారు. ఏటా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు పూర్తి సహకారం అందిస్తున్న ఉపా ధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పల్ ఎన్‌వి పోలేశ్వర్రావు, అసిస్టెంట్ ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

భాజపా పట్టణ అధ్యక్షుడిగా జొన్నాడ రంజిత్ కుమార్

విశాలాంధ్ర - రాజాం : భారతీయ జనతా పార్టీ రాజాం మండలం అర్బన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జొన్నాడ రంజిత్ కుమార్ రాజాం నియోజక వర్గానికి సంబంధించిన ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటగిరి నారాయణరావు చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యమైన నాయకులు పార్టీ విస్తారక్ వేమకోటి గిరిబాబు, గుడివాడ నాగరాజు,సామంతుల రమణ నాయుడు, వావిలపల్లి ప్రసాద్, లింగం శారద, పెద్దింటి శ్రీదేవి, యందవ కుమారి, బూత్ అధ్యక్షులు ఎస్, విజయ్ కుమార్, ఎస్, పోలినాయుడు, బి,రాజు, సి.హచ్, సత్యనారాయణ, కె,సత్యనారాయణ, ఐ, కళ్యాణి, వై, పట్టాభి, బి,అభిషేక్, వై,కమల, సి.హెచ్, అజయ్ కుమార్, కార్యకర్తలు వీరందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది పై నియామకపై మండల అధ్యక్షులు జొన్నాడ రంజిత్ కుమార్ మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయుడు నై ఉంటానని పార్టీ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

పారాది గ్రామానికి చెందిన దళిత మహిళ నగర పోలమ్మ భూ సమస్యపై తహాశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి సుధారాణి దర్యాప్తు

విశాలాంధ్ర - బొబ్బిలి : జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార పరిష్కార వ్యవస్థ (గ్రీవెన్స్) లో ఇచ్చిన భూ సమస్య పై ప్రత్యేక ఉప కలెక్టర్ మాలతి సుధారాణి మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం లో తహాశీల్దార్ ఎం శ్రీను సమక్షంలో మండలం పారాధి గ్రామానికి చెందిన దళిత మహిళ నగర పోలమ్మ కు పారాది రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 93లో 12, 65 సెంట్లు భూమికి పట్టాదారు పాస్ పుస్తకాల కోసం గత కొంతకాలంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి తాసిల్దార్ కార్యాలయం కి ఫిర్యాదులు చేసింది. పోలమ్మ కు చెందిన భూమిపై వేరే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో రిజిస్ట్రేషన్ రద్దు కోసం పట్టాదారు పాస్ పుస్తకాల కోసం గత కొంతకాలంగా సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తుంది. ఆ భూ సమస్యపై స్థానిక కోర్టులో కేసు ఉందని, జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టులో ఆర్ ఓ ఆర్ అపీల్ కేసులు నడుస్తున్నాయి. న్యాయం జరగపోవడంతో ఇటీవల నగరపాలమ్మ జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ విజయనగరం వారికి న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు ఆ ఫిర్యాదు పైన పరిష్కారానికి మంగళవారం తహాశీల్దార్ కార్యాలయంలో భూమికి సంబంధించిన పలు రికార్డులను నకళ్ళు దర్యాప్తు అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాలతి సుధారాణి ఫిర్యాదారిని విచారించారు. దర్యాప్తు నివేదిక జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని స్థానిక విలేకరులకు దర్యాప్తు అధికారి తెలిపారు. దర్యాప్తులో హెచ్‌డి టి.సుబ్బారావు పాల్గొన్నారు.

కిషోర్ వికాస్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తెర్లాం : మండల కేంద్రం లో డ్వాక్ర కార్యాలయం లో కిషోర్ వికాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండిఓ అర్.రాంబాబు, ఎంఈఓ జే.తీర్థాదరావు, అంగన్వాడీ సిడిపిఓ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 11-18 సంవత్సరాల లోపు పిల్లలు అన్ని విధాలుగా డెవలప్మెంట్ అవ్వాలని మరియు గ్రామాల్లో బడి మానేసిన పిల్లలకు అవగాహణ కల్పించాలని, 33 పంచాయితీల్లో ఉన్న సచివాలయం సిబ్బంది, సెక్రటరీ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు కలసి గ్రామాల్లోకి వెళ్లి బడి మానేసిన విద్యార్థులకు ఏ రకంగా ఉండాలో జీవితాలు ఎలా మలచుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు.అలాగే ముఖ్యం గా ఆడపిల్లలు కు చిన్నవయస్సులోనే బాల్య వివాహాలు చేయకూడదని తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని అన్నారు. విద్యార్థులు కూడా చదువు మానేసి చిన్న వయస్సులోనే ప్రేమ అని చెడు అలవాట్లు కు అలవాటు పడి ప్రేమ వివాహాలు లాంటివి చేసుకోకూడదు అని ఎలా చేసుకుంటే మీ జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని, ప్రతి గ్రామం లోకి వెళ్లి ఆడపిల్లలకు మనమంతా కలసి అవగాహన కల్పించి వాళ్ళ జీవితాలు బాగుండేటట్టు జాగ్రత్తలు చెప్పాలని ఈ సమావేశంలో సిడిపిఓ రాజ్యలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, ఉషారాణి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

దేశం మొత్తం మనవైపు చూసేలా మోదీ సభ ఉంటుంది : ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర - రాజాం : విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధాని మోడి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను కూటమి నాయకులతో కలిసి మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కాధికారంలోకి వచ్చిన తరవాత ప్రధాని మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వస్తున్నారన్నారు. మోదీ భారీ బహిరంగ సభ దేశం మొత్తం మనవైపు చూసేలా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మూడు పార్టీల నేతలతో కలిసి సమన్వయంగా సమీక్షా సమావేశం నిర్వహించి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక రీతిలో సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా భారీ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు నేతలతో కలిసి కృషి చేస్తున్నామన్నారు.ఈ భారీ బహిరంగ ను వీక్షించేందుకు మూడు లక్షల మంది వరకు ప్రజానీకం హాజరవుతారని తెలిపారు.